# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ | సంపుటి : 2 | సంచిక : 293 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | బుధవారం 14 జనవరి 2026


## ధాన్యం కొనుగోలులో తెలంగాణ రికార్డు

- పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- 2025–26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖలు సమన్వయం చేసుకోవడంతోపాటు రాష్ట్ర రైతుల భాగస్వామ్యంతోనే ఈ రికార్డు సాధ్యమైంది



హైదరాబాద్

ధాన్యం కొనుగోలులో తెలంగాణ రికార్డు సృష్టించిందని పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. 2025–26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రికార్డు నెలకొల్పిందన్నారు. గతంలో కొనుగోలు చేసిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును ఈ ఖరీఫ్ సీజన్‌లో అధిగమించిందని చెప్పారు. - మిగతా3లో

## ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది



- పాకిస్తాన్‌కు చుక్కలు చూపిస్తాం
- భవిష్యత్‌లో ఎలాంటి కవ్వింపు చర్యలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటాం
- ఆర్మీ చీఫ్ హెచ్చరిక



## రాష్ట్రాలకు సుప్రీం హెచ్చరిక

- విద్యాసంస్థలు, ఆసుపత్రులు, బస్టాండ్లు, క్రీడా సముదాయాలు, రైల్వే స్టేషన్ల వంటి ప్రజా ప్రదేశాల నుంచి వీధి కుక్కలను తొలగించాలి
- వాటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాగ్ షెల్టర్లకు తరలించాలి
- రాష్ట్రాలు సరైన చర్యలు తీసుకోకుంటే పెద్దలను, పిల్లలను కుక్కలు కరిస్తే అధిక మొత్తంలో రాష్ట్రాలు పరిహారం చెల్లించేలా ఆదేశిస్తాం
- అదేవిధంగా కుక్కలకు ఫుడ్ పెట్టేవారు వారి ఇంట్లోని వాటిని పెంచుకొని అక్కడే వాటికి తిండిపెట్టండి".

# రంగంలో సీఎం!

- మున్సిపల్ ప్రచారం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, 'ఉపాధి హామీ'నిరసనలు
- ముఖ్యమంత్రి జిల్లాల పర్యటన షెడ్యూల్ ఖరారు
- బహిరంగ సభలతో పాటు వీలున్న చోట్ల కార్నర్ మీటింగ్‌లు
- ఈ నెల 16, 17, 18 తేదీల్లో తొలి విడత..ఫిబ్రవరి 3 నుంచి మలి విడత



హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్య టన ఈ దఫా త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగనుంది. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ప్రచారం, పలుచోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఉపాధి పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడానికి నిరసనగా సభలు నిర్వహిస్తారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాల వారీగా రెండు దఫా ల పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. తొలి విడతలో ఈనెల 16, 17, 18 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు వెళ్తారు. అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడంతోపాటు పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తారు. నిర్మల్, మహబూబ్‌నగర్‌లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలకు హాజరవుతారు. 19వ తేదీన మేడారం వెళ్తారు. అదే రోజు సింగపూర్, అమెరికా దేశాల పర్యటనకు వెళ్తారు. ఫిబ్రవరి 1న హైదరాబాద్ తిరిగి వస్తారు. మరుసటి రోజు వీలును బట్టి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఫిబ్రవరి 3 నుంచి మలి విడత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడతారని సీఎంవో వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు ఖరారైన షెడ్యూల్ ప్రకారం ఆయున ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఆరు రోజుల పాటు ఆరు ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తారు. వరుసగా నల్లగొండ, కరీంనగర్, - మిగతా3లో



## త్వరలో తీపి కబురు

- ఈపీఎఫ్ఓ, ఈఎస్ఐసీ వేతన పరిమితి పెంపు?
- ఉద్యోగుల సామాజిక భద్రతా పథకాలను మరింత బలోపేతం
- ప్రస్తుత సమాచారం ప్రకారం, ఈ రెండు సంస్థల వేతన పరిమితిని నెలకు రూ.25,000 నుంచి రూ.30,000 మధ్య స్థాయికి పెంచాలని భావిస్తోంది




## ఇరాన్‌లో భగ్గుమన్న ప్రజాగ్రహం

- నిరసనల్లో 2 వేల మంది మృతి
- ఇరాన్‌లో నిరసనల్లో వేల మంది మృతి
- రాయిటర్స్‌కు వెల్లడించిన ఇరాన్ ప్రభుత్వ అధికారి
- ఆర్థిక సంక్షోభంతో దేశవ్యాప్తంగా చెలరేగిన ఆందోళనలు

## పురపోరుకు ముమ్మరంగా కసరత్తు

- తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు.. తుది ఓటర్ల జాబితా ప్రకటించిన ఈసీ
- మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడి
- నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధిక ఓటర్లు
- కొత్తగూడెంలో అత్యల్పంగా 1,34,774 మంది ఓటర్లు
- మున్సిపల్ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం
- రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది
- జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు



హైదరాబాద్:

తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది - మిగతా3లో



## భారత ఆవిష్కరణలకు నెట్‌ఫ్లిక్స్ చేయూత

- కేంద్ర ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యం
- కేంద్ర ప్రభుత్వంతో చేతులు కలిపిన నెట్‌ఫ్లిక్స్
- 'నయే భారత్ కీ నయీ పెహచాన్' పేరుతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం
- 8 భారత స్టార్టప్‌ల విజయగాథలపై యానిమేటెడ్ చిత్రాలు
- వివిధ యూనివర్సిటీల విద్యార్థులతో చిత్రాల రూపకల్పన
- ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఈ కార్యక్రమం

## మేడారం జాతరకు భారీగా ఏర్పాట్లు



- ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు సమ్మక్క, సారలమ్మ జాతర
- ఈసారి దాదాపు మూడు కోట్లమంది భక్తులు హాజరయ్యే అవకాశం
- గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరు
- ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు

హైదరాబాద్

ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్లమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై నేడు డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన, ఎస్సి సంక్షేమ ... - మిగతా3లో

# మేడారం జాతరకు భారీగా ఏర్పాట్లు

-మొదటిపేజీ తరువాయి

శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్, రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ (సీతక్క) లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సవ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్కసారలక్క జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి



లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలుసామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్సులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు.

జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు.

అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణ రావు లు ఆవిష్కరించారు.

# గులాబీ బాటలోనే కాంగ్రెస్

**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీని మొత్తం హైజాక్ చేశాడు. సచివాలయం నుంచి మీడియా సంస్థలకు లీక్స్ ఇస్తున్నాడు. తన అనుకూల మీడియా సంస్థల్లో కథనాలను ప్రసారం చేయిస్తున్నాడు. మంత్రులను ఇబ్బంది పెడుతున్నాడు. వారిని వేధిస్తున్నాడు. కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆ పోస్ట్ నుంచి పక్కన పెట్టడానికి రకరకాల స్టోరీలను టెలికాస్ట్ చేయించాడు. అదే మా కెసిఆర్ అయితే స్మిత సబర్వాల్ మీద ఔట్ లుక్ అనే మ్యాగజిన్ స్టోరీ పబ్లిష్ చేస్తే.. సర్కార్ సొమ్ముతో కోర్టులో కేసు వేయించాడు తెలుసా.. ఇదిగో ఇలా సాగుతోంది గులాబీ పార్టీ ప్రచారం.వాస్తవానికి స్మితా సబర్వాల్ మీద రాసిన స్టోరీ కి, తెలంగాణ ప్రజలకు ఏం సంబంధం? తెలంగాణ ప్రజలు చెల్లించిన పన్ను ను కోర్టు ఫీజుగా చెల్లించడానికి కెసిఆర్ ఎవరు? ముఖ్యమంత్రి అనంతమాత్రాన తనకి ఇష్టమైన అధికారులకు కోర్టు ఫీజులు చెల్లిస్తారా? ఇదే విషయంపై నాడు హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది కదా.. ఆ విషయం గులాబీ పార్టీ పెద్దలకు తెలియదా? ఈరోజు ఇన్ని సుద్దులు చెబుతున్న గులాబీ పార్టీ.. నాడు మంత్రిగా ఉన్న రాజయ్య విషయంలో, రాజేంద్ర విషయంలో చేసింది ఏంటి? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.రాజయ్య మంత్రిగా ఉన్నప్పుడు నమస్తే తెలంగాణలో అంబులెన్స్ లో కొనుగోలులో కుంభకోణం అంటూ స్టోరీ రాసింది. ఆ తర్వాత రాజయ్యను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసింది. దానికంటే ముందు రాజయ్య మీద గులాబీ పార్టీ అడ్డగోలు నెగిటివ్ ప్రచారం చేసింది. నాడు రాజయ్య తొలగింపు వెనక అంబులెన్సుల కుంభకోణం కాదని, అసలు విషయం వేరే ఉందని ఇప్పటికి గులాబీ నేతలే చెబుతుంటారు.గులాబీ పార్టీకి ఓనర్లమని చెప్పినందుకు ఈటల రాజేందర్ మీద గులాబీ పార్టీ కరపత్రం నమస్తే తెలంగాణ ఎంత వ్యతిరేక కథనాలను ప్రసారం చేసిందో అందరికీ తెలుసు. నాడు ముఖ్యమంత్రికి కొంతమంది లేఖలు రాశారని.. ఆ భూములు అధికారులతో సర్వేలు కూడా నిర్వహించారు. ఈటెల రాజేందర్ కబ్జాకోరు అంటూ ముద్రవేశారు. ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించారు. చివరికి ఆయన గులాబీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. భారతీయ జనతా పార్టీలో చేరి హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచారు.. వాస్తవానికి నచ్చని వ్యక్తులను బయటికి పంపించడంలో.. వారిపై అడ్డగోలుగా విమర్శలు చేయడంలో గులాబీ పార్టీ, ఆ పార్టీ అధినేత పీ హెచ్ డీ చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్సీ రాములు నాయక్ వ్యవహారంలో.. అంతకుముందు జరిగిన పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఇవన్నీ బోధపడతాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.కోమటిరెడ్డి వ్యవహారం అనేది చాలా చిన్న విషయమని.. దానిని భూతద్దంలో పెట్టి చూస్తున్న గులాబీ పార్టీ.. గతంలో తన అధినేత ఏం చేశాడో




గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలు హితవు పలుకుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను తనకు అనుకూలంగా గులాబీ పార్టీ మార్చుకుంటుందని.. మాకు నీతులు చెప్పేటప్పుడు ముందు తన కింది నలుపు చూసుకోవాలని కాంగ్రెస్ నేతలు సూచిస్తున్నారు.

లీక్ వీరులెవ్వరు

రాజకీయాలు అనేవి కేక్ వాక్ లాగా ఉండవు. ఏదో ఒక రోజు ముసలం పుడుతుంది. అది కాస్త ఉపద్రవం అవుతుంది. అనంతరం ఒక్కసారిగా పరిస్థితులను మార్చేస్తుంది. మనదేశంలో ఇటువంటి పరిణామాలు కేంద్రం నుంచి రాష్ట్రం వరకు అనేకం చోటుచేసుకున్నాయి. సరిగ్గా కొన్ని సంవత్సరాల క్రితం మహారాష్ట్రలో కూడా ఇలానే జరిగింది. ఫలితంగా షిండే ముఖ్యమంత్రి కూడా అయ్యారు. బలమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్న ఆయన.. ముసలం పుట్టించి ముఖ్యమంత్రి అయ్యారు.ఇప్పుడు తెలంగాణలో కూడా అటువంటి పరిస్థితి లేకపోయినప్పటికీ.. కొన్ని మీడియా సంస్థలు కథనాలను ప్రసారం చేస్తున్నాయి. స్టోరీలను సర్కులేట్ చేస్తున్నాయి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రస్తుతం బాధిత పక్షం లాగా ఉన్నారు. ఆయనపై ఓ చానల్ అడ్డగోలుగా కథనాన్ని ప్రసారం చేసింది. వాస్తవానికి ఇలాంటి కథనం హై లెవెల్ లీక్ లు లేకుండా బయటికి రాదు. అది అసాధ్యం కూడా.. ఎందుకంటే ఉన్నతాధికారుల బదిలీలు మొత్తం కూడా ప్రభుత్వ పెద్దల చేతుల్లో ఉంటాయి. ఎందుకంటే జిల్లాలలో తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా లెక్కలు వేసుకొని ప్రభుత్వ పెద్దలు నిర్ణయాలు తీసుకుంటారు. ఇటీవల బదిలీ అయిన ఆ జిల్లా కలెక్టర్ విషయంలో జరిగింది ఒకటైతే.. ఆ మీడియా ఛానల్ ప్రసారం చేసింది మరొకటి. ఈ వ్యవహారంలో మంత్రి వెంకట్ రెడ్డి తీవ్రంగా కలత చెందారు. తనకు ఇంత విషమిచ్చి చంపేయమని ఆవేదన వ్యక్తం చేశారు.కోమటిరెడ్డి ఆ స్థాయిలో వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో గులాబీ మీడియా సొంత కథనాలను రాయడం మొదలుపెట్టింది. రేవంత్ రెడ్డి పై తిరుగుబాటు మొదలైందని.. అది ఏ క్షణమైనా ఆయనను పదవి నుంచి దించేస్తుందని సొంత భాష్యం చెప్పడం మొదలుపెట్టింది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తిరుగుబాటు ఆ కోణంలోనిదేనని.. ఇప్పుడు ఆయన ప్రత్యర్థులకు ఆయుధంగా మారబోతున్నారని జోష్యం చెప్పింది. వాస్తవానికి రేవంత్ రెడ్డికి, వెంకటరెడ్డికి సాన్నిహిత్యం ఉంది. వారిద్దరు కూడా అన్నా.. అన్నా అని పిలుచుకుంటారు. ఇటీవల డిసిసి అధ్యక్షుడి విషయంలో కూడా కోమటిరెడ్డి మాటనే రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారు.. చివరికి రాజగోపాల్ రెడ్డి ఆ స్థాయిలో రేవంత్ రెడ్డి మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నప్పటికీ.. వెంకటరెడ్డి అండగా ఉన్నారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం కూడా చేశారు. ఇన్ని పరిణామాలు జరిగిన తర్వాత.. రేవంత్ రెడ్డి కావాలని వెంకటరెడ్డి పై ఎలా కక్ష కడతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు. ఇదంతా కూడా ప్రతిపక్షాల కుట్ర అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోమటిరెడ్డి తిరుగుబాటు చేసే అవకాశం లేదని.. ఎంతో కష్టపడితే అధికారంలోకి వచ్చిన విషయాన్ని కోమటిరెడ్డి మర్చిపోరని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేస్తున్నారు. బిజెపి, బీఆర్ఎస్ నాయకులు శవాల మీద చిల్లర ఏరుకునే రాజకీయాలకు పాల్పడుతున్నారని.. వారి ఆశలు తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకు నెరవేరవని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారు.

## పురపోరుకు కసరత్తు ముమ్మరం

-మొదటిపేజీ తరువాయి

ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల ప్రక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా రిజర్వేషన్లు ఖరారైన తర్వాత పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలక శాఖ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

## రంగంలో సీఎం!

-మొదటిపేజీ తరువాయి

రంగారెడ్డి, వరంగల్, మెదక్, నిజామాబాద్ జిల్లాలకు వెళతారు. తొలి దఫా తరహాలోనే వీలును బట్టి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారు. కార్యకర్తలతో సమావేశాలు, కార్నర్ మీటింగ్‌ల ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఆయా ప్రాంతాల్లో బహిరంగ సభలకు హాజరవుతాురు. ఇక ఉపాధి హామీ పథకం విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభలను ఏర్పాుటు చేస్తున్నారు. ఈ సభలను విజయవంతం చేసే బాధ్యతను స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఆయా జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జి మంత్రులకు టీపీసీసీ అప్పగించనుంది. కాగా చివరి రోజు, రెండు రోజుల్లో సీఎం వెళ్లే మెదక్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన షెడ్యూల్ ఇంకా పూర్తి స్థాయిలో ఖరారు కావాల్సి ఉంది.

## ధాన్యం కొనుగోలులో తెలంగాణ రికార్డు

-మొదటిపేజీ తరువాయి

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖలు సమన్వయం చేసుకోవడంతోపాటు రాష్ట్ర రైతుల భాగస్వామ్యంతోనే ఈ రికార్డు సాధ్యమైందని స్పష్టం చేశారు. ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ చేసుకుంటున్న రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా, 38.37 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని మంత్రి వివరించారు. తెలంగాణలో సాధించిన దిగుబడికిగాను రాష్ట్రవ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతులకు మద్దతు ధర అందించామన్నారు.

## గులాబీ చిక్కముళ్లు..

## కవిత తప్పెంత? కేటీఆర్ చేసిన ద్రోహం ఏంటి?

**హైదరాబాద్ :** రాజకీయాలలో ముఖ్యంగా కుటుంబాలు నడిపే పార్టీలలో అంతర్గతంగా కుమ్ములాటలు చోటు చేసుకోవడం మనదేశంలో కొత్తేమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీ లో సంజయ్ గాంధీ వ్యవహార శైలి ఈ దేశ ప్రజలకు సుపరిచితమే. తమిళనాడులో డీఎంకే, ఉత్తర్ ప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలు.. అంతిమంగా అధికారం కోసం, అలవిమాలిన సంపాదన కోసం జరిగే పోరాటాలు ప్రాంతీయ కుటుంబ పార్టీల అసలు బాగోతాన్ని బయటపెడతాయి. ఇప్పుడు ఈ జాబితాలోకి భారత రాష్ట్ర సమితి కూడా చేరింది. 2014లో అధికారంలోకి వచ్చిన భారత రాష్ట్ర సమితి.. తెలంగాణలో వ్యవస్థలను ఎంత నాశనం చేయాలో అంత చేసింది. ప్రత్యర్థి పార్టీల ఎమ్మెల్యేలను అడ్డగోలుగా కొనేసింది. ప్రతిపక్షం అనేది లేకుండా చూసుకుంది. కాళేశ్వరం నుంచి మొదలు పెడితే గొర్రెల పంపిణీ వరకు ఇలా ప్రతి పథకంలోనూ అవినీతి జరిగిందని, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వినిపించాయి. వాస్తవానికి ఇటువంటి కుంభకోణాలు పార్టీకి డ్యామేజ్ చేయడం ఒక ఎత్తు అయితే.. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు కలిగించే డ్యామేజ్ మరొక ఎత్తు.వాస్తవానికి గులాబీ పార్టీలో ఈ స్థాయిలో అంతర్గతంగా కుమ్ములాటలు జరుగుతాయని ఎవరూ ఊహించలేదు. సాక్షాత్తు కెసిఆర్ కుమార్తె వ్యతిరేక స్వరాన్ని వినిపిస్తారని.. తన తండ్రి పరిపాలనను ఉదాహరణలతో వివరిస్తూ విమర్శిస్తారని ఎవరూ అంచనా వేయలేదు. కాళేశ్వరం ప్రయోజనం నెరవేరలేదని, పాలమూరు రంగారెడ్డి పథకాన్ని పండబెట్టారని, సామాజిక తెలంగాణ సహకారం కాలేదని ఇలా ప్రతి విషయంలోనూ కవిత విమర్శలు చేసుకుంటూ పోయారు. కొన్ని సందర్భాలలో లెక్కలతో సహా వివరించారు. ఒక రకంగా ఈ పనిని కాంగ్రెస్ చేయాల్సి ఉండేది. ఒక రకంగా బలమైన స్వరాన్ని వినిపించే ప్రయత్నం చేశారు కవిత.కవిత చేస్తున్న ఆరోపణల్లో నిజం లేకపోలేదు. కానీ 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నప్పుడు ఆమె ఏం చేశారు అనేది ఇక్కడ అసలైన ప్రశ్న. భారత రాష్ట్ర సమితి ఏర్పాటును వ్యతిరేకించానని చెప్పిన ఆమె.. పార్టీ ప్రారంభత్సవానికి ఢిల్లీ ఎందుకు వెళ్లినట్టు? 10 సంవత్సరాల కాలంలో తెలంగాణలో విధ్వంసం జరిగిందని చెబుతున్న ఆమె.. గతంలో బంగారు తెలంగాణ సాకారం అయిందని ఎందుకు చెబుతున్నట్టు.. లిక్కర్ కేసులో అడ్డంగా ఇరుక్కుపోయారు కాబట్టి.. కేసుల నుంచి తప్పించుకోవాలంటే ఆమె కెసిఆర్ కు వ్యతిరేకంగా వ్యవహరించాలి కాబట్టి.. అలానే చేస్తున్నారని గులాబీ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి రాజకీయాల లక్ష్యాలకు అనుగుణంగా ఆమె నడుచుకుంటున్నారని గులాబీ నేతలు మండిపడుతున్నారు.వాస్తవానికి తన పార్టీలో ఉన్నప్పుడు ప్రాధాన్యం దక్కలేదని పదేపదే ఆరోపిస్తున్న కవిత.. ఒకసారి ఎంపీ ఎలా అయ్యారు? మరోసారి ఎమ్మెల్సీ ఎలా అయ్యారు? సింగరేణిలో అధ్యక్షురాలిగా ఎలా ఉన్నారు? ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయని గులాబి పార్టీ నేతలు అంటున్నారు. అధికారం దూరంగానే కెసిఆర్ కు వ్యతిరేకంగా మాట్లాడటం సమంజసం కాదని ఆమెకు గుర్తుచేస్తున్నారు. మరోవైపు జాగృతి నేతలు స్పందిస్తున్న తీరు వేరే విధంగా ఉంది. కేటీఆర్ కూడా ఆమెకు ద్రోహం చేశారని.. కనీసం ఒక పని కూడా చేసుకునే అవకాశం కల్పించలేదని.. ఆమె భర్త ఫోన్ కూడా టాప్ చేశారని.. అలాంటప్పుడు ఆమె పార్టీలో ఎలా ఉంటారంటూ జాగృతి నేతలు చెబుతున్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో హరీష్ రావు అడ్డగోలుగా దోపిడీకి పాల్పడ్డారని.. అందువల్లే కవిత ఆయన టార్గెట్ చేస్తూ ఆరోపణలు చేస్తున్నారని జాగృతి నేతలు చెబుతున్నారు.. కవిత రాజకీయ ఎదుగుదలను తట్టుకోలేక ఆమెకు అడుగడుగునా అడ్డు పుల్లలు వేస్తున్నారని.. అందువల్లే కవిత ఈ స్థాయిలో స్పందిస్తున్నారని జాగృతి నేతలు అంటున్నారు.కవితకు, కెసిఆర్ కు మధ్యలో గ్యాప్ రావడానికి ప్రధాన కారణం హరీష్, సంతోష్ రావు అని జాగృతి నేతలు చెబుతున్నారు. అందువల్లే ఆమె ఆధారాలతో సహా విమర్శలు చేస్తున్నారని.. ఇందులో వ్యక్తిగత లక్ష్యాలు అంటూ ఏమీ లేవని జాగృతి నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ అంతపురంలో జరిగే కుమ్ములాటలు రాజ్యానికి అసలు మంచివి కావు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితిలో చోటు చేసుకుంటున్న పరిణామాలు కూడా ఆ పార్టీకి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ఇప్పటికే పార్లమెంటు ఎన్నికల్లో 0 ఫలితాలు వచ్చాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాలలో అధికార పార్టీకి సానుకూలమైన ఫలితాలు వచ్చాయి. స్థానిక ఎన్నికల్లో చెప్పుకోదగ్గ స్థానాలు కూడా గులాబీ పార్టీకి రాలేదు. అలాంటప్పుడు ఈ అంతర్గత కుమ్ములాటను ఏ స్థాయిలో కేసీఆర్ పరిష్కరిస్తారో చూడాల్సి ఉంది.

## అక్కడి నుంచి కవిత పోటీ.. అజారుద్దీన్ కి కష్టమే!

**నిజామాబాద్ :** తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో భాగంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అయితే ప్రస్తుతం అజారుద్దీన్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కాదు. మంత్రి పదవి చేపట్టిన ఆరు నెలల్లో ఎమ్మెల్యే గానీ, ఎమ్మెల్సీ గానీ కావాలి. లేదంటే మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఇటీవల ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత కూడా పోటీకి సిద్ధమవుతోంది. కవిత రాజీనామాను గుత్తాసుఖేందర్‌రెడ్డి ఆమోదించారు. కవిత స్థానం ఖాళీ కావడంతో, త్వరలోనే భర్తీ ప్రక్రియ ప్రారంభం కానుంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఇక్కడ తమ అభ్యర్థిని ఎంపిక చేసుకునేందుకు సంస్థాగత చర్యలు పూర్తి చేసినట్లు సమాచారం.ఖాళీ అయిన కవిత స్థానాన్ని మాజీ క్రికెటర్ అజరుద్దీన్‌కు ఈ స్థానం ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నప్పటికీ, పరిస్థితుల వల్ల మంత్రి పదవి ఇచ్చి మచ్చిక చేసుకున్నారు.

# రోడ్డు భద్రతా మాసోత్సవాలు "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు







పెద్దపెల్లి జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కల్పించాలనే లక్ష్యంతో, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, రవాణా శాఖ మరియు ఆరోగ్య శాఖలు సంయుక్తంగా "అరైవ్ అలైవ్ 2026" పేరిట రాష్ట్ర స్థాయిలో 10 రోజుల పాటు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలను నిర్వ హిస్తున్నాయి.ఈ కార్యక్రమం లో భాగంగా, ఈ రోజు పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తాలో పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఏసీపీ శ్రీ గజ్జి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ,రోడ్డు ప్రమాదాల నివారణ కు ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా హెల్మెట్ తప్పని సరిగా ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు దారి తీస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి కారణమవుతుందని హెచ్చరించారు.అలాగే, ఆర్‌టీఓ పెద్దపల్లి మాట్లాడుతూ, వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం, వాహనాల ఫిట్‌నెస్‌ను క్రమం తప్పకుండా పాటించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహన దారులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి





**గజ్వేల్ నియోజకవర్గ బాధ్యులు వంటేరు ప్రతాపరెడ్డి**

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎలక్షన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో 16 వార్డులు ఉండగా 60 మంది పోటీలో ఉన్నారని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు వారిని పరిశీలించి బీఫారం కేటాయిస్తారని బి ఫారం వచ్చిన అభ్యర్థులను గెలిపించుకోనే బాధ్యత కార్యకర్తలపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రాణీ సత్యనారాయణ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, తూప్రాన్ పట్టణ పార్టీ అధ్యక్షులు సతీష్ చారి సీనియర్ నాయకులు గొర్రె వెంకట్ రెడ్డి, కిష్టారెడ్డి, సలక రాజేశ్వర్ శర్మ, ధన్రాజ్, మన్నే శ్రీనివాస్, పట్లూరి శ్రీనివాస్ రెడ్డి, కమ్మరి శ్రీధర్, కాశిరెడ్డి, నాగరాజ్ యాదవ్, మామిండ్ల అనీల్ , బుడ్డ దశరథ, తాటిలచ్చుల్, నాగరాజ్, యాసిన్, హైమద్, సత్తార్, కృష్ణ, ప్రభాకర్, మాజీ కౌన్సిలర్లు మామిడి వెంకటేశం, దుర్గారెడ్డి, బైరంఉమ సత్య లింగం, తలారి మల్లేష్, రఘుపతి వెంకట్ గౌడ్, పార్టీ నాయకులు నాగరాజు మల్లికార్జున్ గౌడ్, స్వర్గం శ్రీకాంత్, ధనరాజ్, ప్రవీణ్ , నర్సింలు, ఆంజనేయులు హుస్సేన్ బిక్షపతి, వెంకటేష్, నారాయణ, శ్రీహరి చంద్రశేఖర్, ప్రభాకర్ రెడ్డి తూప్రాన్ మున్సిపల్ మహిళా విభాగం అధ్యక్షురాలు బోడ్డు రమ్య మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కి సమ్మె నోటీసు అందజేస్తున్నఎన్‌హెచ్ఎం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు



ఉమ్మడి కరీంనగర్, జిల్లా బ్యూరో శ్రీనివాస్(శుభోదయం న్యూస్):

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) పరిధిలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో జీతాలు రాకపోవడం వల్ల కుటుంబ పోషణ, పిల్లల చదువు, ఇళ్ల అద్దెలు, వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొందని వారు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ తమకు కనీస ఆర్థిక భద్రత లేకుండా పోయిందని ఉద్యోగులు పేర్కొన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పష్టమైన పరిష్కారం లభించలేదని వాపోయారు.ఈ నేపథ్యంలో బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, జీతాలు చెల్లించని పక్షంలో ఈ నెల 22న హైదరాబాద్ కోఠీ లోని ఎన్‌హెచ్ఎం కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు నోటీసులు అందజేశారు.ఈ నోటీసులను మంగళ వారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ కు సమర్పించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమాదేవి, ప్రదీప్, మహేందర్, నరేష్, అనిల్,ప్రభాకర్ వైభవ్, అఖిల, సునీత, సుష్మ, సరళ. తదితరులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆరోగ్య శాఖకు వెన్నెముకలాంటివారని, అయినా తమను నిర్లక్ష్యం చేయడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నాలుగు నెలల బకాయి జీతాలను విడుదల చేసి తమకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఉద్యోగులు స్పష్టం చేశారు.

## రోడ్డు భద్రతా నియమాలు తూచ తప్పకుండా పాటించాలి

-తూప్రాన్ సీఐ రంగకృష్ణ

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):




రోడ్డు భద్రత మాసం సందర్భంగా తూప్రాన్ సీఐ రంగ కృష్ణ తూప్రాన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు జ్యోతి యాదగిరి లతో కలిసి తూప్రాన్ పట్టణంలో " మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్" అనే రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తూప్రాన్ సీఐ రంగకృష్ణ మాట్లాడుతూ.... రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం సీటు బెల్ట్ వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం నివారించాల్సిన అవసరం వంటి ముఖ్య అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకపోతే ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం, కుటుంబాలపై పడే దుష్పరిణామాల గురించి వివరించారు.ఈ సందర్భంగా కొన్ని రోడ్డు ప్రమాదాల బాధితులు తమ వ్యక్తిగత అనుభవాలు, ఎదుర్కొన్న కష్టాలు, మానసిక వేదనలను ప్రజలతో పంచుకుని, రోడ్డు భద్రత ఎంత ముఖ్యమో తెలియజేశారు. వారి అనుభవాలు ప్రజలపై గాఢమైన ప్రభావం చూపాయని పోలీసులు తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలు రోడ్డు భద్రతపై మరింత బాధ్యతగా వ్యవహరించాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకునే విధంగా వాహనాలు జాగ్రత్తగా నడపాలని సూచించారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం పెద్దపల్లి పట్టణంలో ఘనంగా అభివృద్ధి కార్యక్రమాలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా, బ్యూరో శ్రీనివాస్(శుభోదయం న్యూస్):



పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10, 11 వార్డుల్లో అర్హులైన 36 మంది కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు 400 ఎస్ఎఫ్టి కి తగ్గకుండా 600 ఎస్ఎఫ్టి కి పెరగకుండా చూసుకోవాలని సూచించారు. గత పాలకులు పేదలకు డబల్ బెడ్ రూంలు ఇస్తామని ఎన్నికల సమయాల్లో హామీలు ఇచ్చి ఇండ్లు మంజూరు చేయకుండా పబ్బం గడిపారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని పెద్దపల్లి నియోజకవర్గంలో చూసుకున్నట్లయితే అవి నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణం కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, రంగంపల్లి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న సాగు భళా.. మద్దతు ధర దక్కదేమోనని రైతు ఆందోళన..!



**కుభీర్ :** అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టినట్లుగా ఉంది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. ఆరుగాలం రెక్కలను ముక్కలు చేసుకుని కష్టించి పండించిన పంటకు మద్దతు ధర లభించక, పెట్టిన పెట్టుబడులు రాక తీవ్రంగా నష్ట పోతున్న రైతన్నలకు భరోసా లేకుండా పోయింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో అతివృష్టి కారణంగా ప్రధాన పంటలైన సోయా, పత్తి దెబ్బతిని సగానికి సగం దిగుబడులు తగ్గిపోయాయి. వచ్చిన పంట ఉత్పత్తులను ప్రభుత్వం కోర్రీలు పెట్టి 25% సోయాబీన్ కూడా కొనుగోలు చేయలేదు. దాంతో రైతులు దళారులకు, ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరలకు పంటను అమ్ముకున్నారు. పీకల్లోతూ కష్టాల్లో మునిగిపోయారు. ఫలితంగా యాసంగిలోనైనా పత్తి, సోయాకు బదులుగా మొక్కజొన్న సాగుచేసి కొంతలో కొంతైనా నష్టాన్ని పూడ్చుకొందామని మండలంలోని రైతులు భావించారు. అనుకున్నట్లుగానే గత ఏడాది యాసంగి కంటే ఈ ఏడు యాసంగిలో మొక్కజొన్నను దాదాపు రెట్టింపు సాగుచేశారు. నిరుడు 9 వేల పైచిలుకు ఎకరాల్లో మొక్కజొన్న సాగవగా.. ఈ ఏడు 13 వేల ఎకరాల్లో సాగు జరిగింది. జనవరి చివరి వారం నుండి మొక్క జొన్న కోతకు రానుంది. ఈ తరుణంలో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మొక్కజొన్నకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించకపోవడంతో గిట్టుబాటు అవుతుందా లేదా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం పంటలు సాగుచేసిన రైతాంగాన్ని ఆగం పట్టిస్తోంది. సోయా పంటను కొంటామని చెప్పి రంగు మారిందని, తేమ ఉందని, జల్లెడ పేరిట సవాలక్ష ఆంక్షలు విధించి కేవలం 40, 50 శాతం మాత్రమే కొనుగోలు చేసి రైతులను నష్టాల్లోకి నెట్టారు. మొక్కకొన్న చేతికొచ్చిన తర్వాత అదే పరిస్థితి పునరావృతం అవుతుందేమోనన్న అనుమానాలు రైతుల్లో వ్యక్తమవు తున్నాయి. మొక్కజొన్నకు కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌పీ రూ. 2400 ప్రకటించినప్పటికీ.. పంట చేతికొచ్చేలోపు కొనుగోలు కేంద్రాలను తెరిచి సకాలంలో కొనుగోళ్లు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. గత ఏడాది మార్చిలో ప్రైవేటులో క్వింటా మక్కలకు రూ.18,00 నుంచి 2,100 చెల్లించారు. ఈ సారి మద్దతు ధర కంటే ఎక్కువగా క్వింటా మక్కలకు కనీసం రూ.2600 లభిస్తే కొంతలో కొంతైనా నష్టాలను పూడ్చుకోవచ్చంటున్నారు రైతులు. ప్రభుత్వం నెలరోజుల ముందే మండలంలో కనీసం 4 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు చేయాలని మండల రైతాంగం కోరుకుంటోంది.

# మల్కాజిగిరి జడ్.పి.పి.హెచ్.ఎస్ పూర్వ విద్యార్థుల కలయిక










**తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):**

మల్కాజిగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాలలో వివిధ సంవత్సరాల్లో చదువుకున్న వేలాది మంది పూర్వ విద్యార్థులు హాజరై పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుడిగా, ఎన్ సి సి సార్గా, అలాగే ప్రధానోపాధ్యాయుడిగా సుమారు 30 సంవత్సరాల పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన హనుమయ్య సార్ను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. విద్యార్థుల జీవితాలను మలిచిన గురువుగా హనుమయ్య సార్ చేసిన సేవలను ఈ సందర్భంగా అందరూ కొనియాడారు. హనుమయ్య సార్ మల్కాజిగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో 30 ఏళ్ల పాటు తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి విలువలను నేర్పించారు. అనంతరం స్కూల్ ప్రధానోపాధ్యాయుడీగా బాధ్యతలు నిర్వర్తించి పాఠశాల అభివృద్ధికి కీలక పాత్ర పోషించారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన హనుమయ్య సారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రత్యేకి అభినందనలు తెలియజేశారు. గురువు నుంచి ప్రజాప్రతినిధిగా ఎదిగిన ఆయన ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి 1957 సంవత్సరం నుంచి 2025 సంవత్సరం వరకు మల్కాజిగిరి జిల్లా పరిషత్ జిల్లా పరిషత్ బాబు ఉన్నత పాఠశాల పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాఠశాలలో పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ విద్యార్థులతో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒక్కచోట చేరడంతో పాఠశాల ప్రాంగణం భావోద్వేగ వాతావరణంతో నిండిపోయింది. గురు–శిష్యుల అనుబంధానికి నిదర్శనంగా నిలిచిన ఈ సమ్మేళనం అందరిలో చిరస్మరణీయంగా మిగిలిందని పాల్గొన్నవారు తెలిపారు. శ్రీహరి అనే 1992 బ్యాచ్ చెందిన విద్యార్థి చేత్తో గీసిన హనుమయ్య సార్ చిత్రపటాని బహుకరించారు. వారితో పాటు తోటి విద్యార్థులు, రాముయాదవ్, లక్ష్మన్ యాదవ్, అశకోక్, నర్సింగ్ రావు, అనంతకృష్ణ, రాంప్రసాద్, మధుసూదన్, వెంకటేష్ టి ఎల్ వి ప్రసాద్, రితిష్, తదితరులు పాల్గొనడం గరిగింది.

## గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను డీకొన్న కారు

**బీర్కూర్ ప్రతినిధి(శుభోదయం న్యూస్):**



బీర్కూర్ బాన్సువాడ ప్రధాన రహదారి బీర్కూర్ సాయిలు టీ పాయింట్ వద్ద బీర్కూర్ గ్రామపంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్ మలుపు తీసుకుంటుండగా వేగంగా వస్తున్న షిఫ్ట్ డిజైర్ కారు ట్రాక్టర్ ట్రాలీని బలంగా ఢీకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ సంఘటన లో ఏ ప్రమాదం జరగలేదు. విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ పరమేష్ పంతులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

## గోశాలకు విరాళం

**బీర్కూర్ ప్రతినిధి(శుభోదయం న్యూస్):**



బీర్కూర్ గ్రామానికి చెందిన రామసాని రాజు గోశాల కు విరాళం అందించారు. గోమాత తల్లిలాంటిది అని గోవదన చెయ్యకూడదని గో సంరక్షణ కొరకు తమవంతు సహాయం అందిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్ పాల్గొన్నారు

## దామరంచ సర్పంచ్ బోయిని శంకర్ ను సన్మానిస్తున్న మియ్యాపురం శశికాంత్

**బీర్కూర్ ప్రతినిధి(శుభోదయం న్యూస్):**



బీర్కూర్ మండలం దామరంచ నూతన సర్పంచ్ బోయిని శంకర్. మండల నాయకుడు మియ్యాపురం శశికాంత్ ను మర్యాదపూర్వకంగా కలిసినారు. అనంత రం సర్పంచ్ బోయిని శంకర్,ఉపసర్పంచ్ ఇంటెనుక శంకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు కూర్మ లక్ష్మణ్,మంగలి అంబాజీ, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం రోడ్డు భద్రత వారోత్సవాల్లో మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్

**పాపన్నపేట మండల, రిపోర్టర్ ఎం రవీందర్ (శుభోదయం):**




రహదారిపై ప్రయాణం చేసే సమయంలో రోడ్డు నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామపంచాయతీ వద్ద మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను అధికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. బైక్ పై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు. ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపితే ప్రమాదాలకు గురవుతారని దానివల్ల కుటుంబం రోడ్డున పడుతుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, నాయకులు కిష్టయ్య, శివయ్య, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, వార్డు సభ్యులు, పోలీసు, హెల్త్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎ.సి చైర్మన్ అరికెపూడి గాంధీచే శ్రీ. శ్లోక చిట్ ఫండ్,

**మార్స్ డెవలపర్స్ రిసార్ట్ డైరీ ఆవిష్కరణ..**

**శేరిలింగంపల్లి, ప్రతినిధి రాకేష్ (శుభోదయం న్యూస్):**



శేరిలింగంపల్లి : శ్రీ రామ్ నగర్ ఏ, బ్లాక్ కి చెందిన మేడిశెట్టి రాము పటేల్ మాధవి పటేల్ దంపతులకు చెందిన శ్రీ. శ్లోక చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, మార్స్ డెవలపర్స్, మార్స్ రిసార్ట్ అండ్ పిక్ నిక్ వరల్డ్ వారి నూతన సంవత్సర డైరీ ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి. ఎ. సి చైర్మన్ అరికేపూడి గాంధీ, స్థానిక కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, శ్రీ. శ్లోక చిట్ ఫండ్, మార్స్ డెవలపర్స్ , మార్స్ రిసార్ట్ అండ్ పిక్ నిక్ వరల్డ్ సంస్థల యాజమాన్యం మేడిశెట్టి రాము మాధవి పటేల్ దంపతుల కి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ రంగంలో నిలదొక్కుకునీ మరిన్నీ శాఖలుగా విస్తరించి వినియోగదారుల మనసులు గెలుచుకొని ఆర్థికంగా సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాంద్ పాషా, శ్రీరామ్ నగర్ ఎ బ్లాక్ మాజీ అధ్యక్షుడు కె. శివకుమార్, నర్సింహ రెడ్డి, రాము పటేల్, మాధవరావు ప్రసాద్ రావు, చంద్ర మౌళి, ప్రిన్సిపల్ వెంకటేశ్వరావు వెంకట్ రెడ్డి, వెంకట రమణ, రంగారెడ్డి, మాధవ రెడ్డి, రెహమాన్, పాత్రుడు, బొర్రా పుల్లయ్య, మహేందర్ సింగ్ డాక్టర్ మల్లేష్, సోమయ్య, రఫీ, టీవీ నారాయణ, తిరుపతి ఖాసింపిరా, లక్ష్మణ్ రావు, ఎల్లారెడ్డి, ఓబుల్ రెడ్డి, వేణు రంగ సాయి సింహాద్రి, శివ, ఒదేశ నారాయణ, బంగారు రెడ్డి ఉన్ని, నాయర్, వెంకట నారాయణ, గణేష్, శ్రీ రాములు, మహిళలు మాధవి, విజయ లక్ష్మీ,ఆదిలక్ష్మి, వాణి, మాయ నారాయణమ్మ, దేవిక, వరాలు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కును అందిస్తున్న సర్పంచ్ బోయిని శంకర్

**బీర్కూర్ ప్రతినిధి (శుభోదయం న్యూస్):**



బీర్కూరు మండలం దామరంచ గ్రామానికి చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచ్ బోయిని శంకర్. ఈ కార్య క్రమం లో ఉపసర్పంచ్ ఇంటెనుక శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హైమద్,కాంత్ రెడ్డి, రాములు ప్రభాకర్,కూర్మ లక్ష్మణ్, హన్మండ్లు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**బీర్కూర్ ప్రతినిధి(శుభోదయం న్యూస్):**



బీర్కూర్ మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామంలో మంగళవారం గ్రామ పెద్దల సమక్షంలో గ్రామానికి చెందిన ఇల్తెం పోషవ్వ కుమారుడు లక్కపల్లి గంగొండ గారికి అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ గారి ఆదేశాల మేరకు లక్కపల్లి గంగొండ గారు అనారోగ్యానికి గురికాగా ఆయనకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గోండ్ల రాజు, నాయకులు శివ దేశాయ్, పసుపుల రమేష్, కుమ్మరి గంగారాం, ఇందూర్ గజేందర్, హొక్నారి అశోక్, మొండ్కారి కామప్ప, కాదేపురం గంగారాం, ఫుల్కంటి హన్మగొండ, సందుల రవి, హట్కారి నర్సింగ్, మొండ్కారి వీరప్ప, వడ్ల నాగయ్య, శావులం శంకర్, కోరె హోవగిర్ రావు, చాకలి సురేష్, సిద్ధంశెట్టి శివరాజ్, హట్కారి దశరథ్, లక్కపల్లి మొగులుగొండ, ముత్యం సతీష్, మేత్రి చాందు, క్యాదని లింగప్ప, వడ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి,సాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

**బీర్కూర్ ప్రతినిధి(శుభోదయం న్యూస్):**



బాన్సువాడ నియోజకవర్గం లో కల్యాణలక్ష్మి, సాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాలరాజు. బీర్కూర్ మండలానికి 19 మంది లబ్ధిదారులకు సుమారు 19లక్షల రూపాయలు విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమం లో మియ్యాపురం శ్రీకాంత్,మేకల విట్టల్,కిస్టాపూర్ గ్రామ సర్పంచ్ బాన్సువాడ మానేవ్వ గంగోండ,బీర్కూర్ గ్రామ ఉపసర్పంచ్ పరమేష్ పంతులు, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ యామ రాములు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో పోలింగ్ ముసాయిదా కేంద్రాల జాబితా విడుదల

**అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు), కమిషనర్ జె. అరుణ శ్రీ**

**పెద్దపల్లి జిల్లా, స్టాఫ్ రిపోర్టర్(శుభోదయం న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ లో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా మంగళవారం ప్రచురించారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె, అరుణ శ్రీ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్య క్రమంలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి సలహాలు, సూచనలు ఈ నెల 14,15 తేదీలలో నగరపాలక సంస్థ కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని ఆమె తెలిపారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఎ సి పి. శ్రీ హరి టి పి ఎస్. నవీన్ సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తంగిలో ముగ్గుల పోటీలకు హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు : (శుభోదయం న్యూస్)**



ముత్తంగి డివిజన్ పరిధిలోని సాయి ప్రియ కాలనీలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని సీనియర్ నాయకులు ఆబేద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి అత్యుత్తమ ముగ్గులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి ఎం ఆర్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా ముగ్గుల పోటీలు నిర్వహించడం పట్ల ఆబేద్ ను అభినందించారు. బహుమతులు గెలుచుకున్న విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# టోర్నమెంట్.. విజేతలు వీరే





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,రిపోర్టర్ కొమ్ము శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్):

ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణశీలోనీ భగవాన్దాస్ కాలనీలో స్వామి వివేకానంద జయంతి. నేషనల్ యూత్ డే సందర్భంగా జరిగిన అవుట్ డోర్ బ్యాడ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 20 26 కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహపరితంగా ఈరోజు ముగిసింది. గత మూడు రోజులపాటు ప్రతిరోజు అర్ధరాత్రి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన ఈ టోర్నమెంటులో మొత్తం 48 టీములు పాల్గొని క్రీడా అభిమానులను అలరించాయి. ఉల్లాసంగా. ఉత్సాహంగా. ముగిసిన నేషనల్ యూత్ డే-అవుట్ డోర్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ లో. మొదటి బహుమతి. హర్షద్. హరీష్ రెండవ బహుమతి.. సుశాంత్.. రాంబాబు మూడవ. బహుమతి.. సాయి. పండు.. నాలుగవ బహుమతి.. మోసి.. యశ్వంత్. గెలుచుకున్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావుగారు మాట్లాడుతూ. యువత క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకుంటూ జిల్లా. రాష్ట్ర జాతీయ స్థాయిలలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా శారీరక. మానసిక ఆరోగ్యానికి క్రమశిక్షణకు స్నేహభావానికి పునాదిగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. యువత క్రీడల్లో ముందుకు సాగి దేశ ఔన్నత్యాన్ని కి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఐటీసీ ప్రముఖ కాంట్రాక్టర్. మానవత వాది పలు సేవా బావ కార్యక్రమాల్లో పాలుపంచుకునే పట్టణ పుర ప్రముఖులు. పాకాల దుర్గాప్రసాద్ గారు మాట్లాడుతూ. ఇటీవల భద్రాచలంలో చోటు చేసుకున్న దుస్సంఘటనలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా. డిపో యూత్ విడుదల చేసిన సేవ్ భద్రాచలం యూత్. పోస్టర్ ద్వారా అందిస్తున్న సందేశం సమయోచితమని యువతకు సరికొత్త దిశలో నడిపించే ప్రయత్నం గా ఇది నిలుస్తుందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కుంజా ధర్మారావు. సెయింట్ పాల్స్ అబ్రహం. ఎస్.కె అజీమ్. తోటమల్ల బాలయోగి. అల్లాడి వెంకటేశ్వరరావు. జనసేన రాంప్రసాద్. అడ్వకేట్ కార్తీక్. పాయం రవి వర్మ. ఉబ్బ వేణు. మోకాళ్ళ వెంకన్న. పడిగే నాగేశ్వరరావు. కొరసా చిన్నబాబు దొర. డిపో శీను. అడ్వకేట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టోర్నమెంట్ నిర్వాహకులు డిపో యూత్ సభ్యులు కుంజా సంతోష్. పంద అమృత రావు.(అంబు). తాళ్ల రమేష్. తాళ్ల నాగరాజు బో ళ్ళకృష్ణ. శీలం నాగరాజు మున్నా. బత్తుల రమేష్ అనిల్. శాంత కుమార్. సున్నం వినోద్. తంబురాము సురేందర్ .బాలు, వినోద్ వినోద్. విజయ్ .మల్లి. తాళ్ళ శివ.కనితి నవీన్. షేక్ మస్తాన్ వలి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని టోర్నమెంట్ ని విజయవంతం చేశారు.

# నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లో తుది ఓటర్ల జాబితా విడుదల

## పురుషుల కంటే 638 అధికంగా మహిళా ఓటర్లు

## పారదర్శకంగా ఓటర్ల జాబితా - కమిషనర్ చింతా వేణు



నాగార్జునసాగర్(శుభోదయం న్యూస్):

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను మున్సిపల్ కమిషనర్ చింతా వేణు అధికారికంగా విడుదల చేశారు,ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పారదర్శకంగా ఓటర్ల జాబితాను రూపొందించినట్లు ఆయన తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ జాబితాను సిద్ధం చేశామని ఆయన తెలిపారు ,అలాగే త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో ఈ గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ విడుదల చేసిన ఓటర్ జాబితా 2026 ప్రకారం మున్సిపాలిటీ లోని మొత్తం 12 వార్డుల్లో కలిపి 13,521 మంది ఓటర్లు ఉండగా,అందులో 7,079 మంది మహిళా ఓటర్లు,6,441 మంది పురుష ఓటర్లు ఉన్నారు.అంటే పురుషుల కంటే మహిళలు 638 మంది అధికంగా ఉన్నారు,1వ వార్డులో1222, ఓటర్లు ఉండగా,2వ వార్డు లో 1,376,ఓటర్లతో మున్సిపాలిటీలోనే అతిపెద్ద వార్డుగా నిలిచింది,ఇక్కడ పురుషులు 654 మంది ఉండగా మహిళలు 722 మంది ఉన్నారు.3వ వార్డులో 1069, ఓటర్లు,4వ వార్డులో 1184 ఓటర్లు,5వ వార్డులో 1194, ఓటర్లు 6వ వార్డులో 966, ఓటర్లు,7వ వార్డులో 1155 ఓటర్లు,8వ వార్డులో 1020 ఓటర్లు,9 వ వార్డులో 1150 ఓటర్లు,10వ వార్డులో 1230 ఓటర్లు,11వ వార్డులో 819 ఓటర్లు,12వ వార్డులో 1136 ఓటర్లు ఓటర్ జాబితాలు వెల్లడించారు,ఇందులో కేవలం 819 ఓటర్లతో 11వ వార్డు అతి తక్కువ ఓటర్లు ఉన్న వార్డుగా నమోదైంది,సవరించిన ఓటర్ల జాబితా ప్రకారం అన్ని వార్డుల్లో సమగ్రంగా గణన చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు,రాబోయే ఎన్నికల దృష్ట్యా ఈ తుది జాబితా అత్యంత కీలకం కానుంది,మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటంతో,రాబోయే రోజుల్లో రాజకీయ పార్టీలు మహిళా ఓటర్లను ఆకట్టుకునేలా తమ వ్యూహాలను రచించాల్సి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు శ్రీనివాస్,సైదారావు, ఇతర మున్సిపల్ సిబ్బంది బాలాజీ మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు





**అందజేసిన స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి**

నాగార్జునసాగర్(శుభోదయం న్యూస్):

నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించు కొని,నాగార్జునసాగర్ వడ్డెర రాజుల సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన సంగతి విదితమే,దానిలో భాగంగా మంగళవారం పైలాన్ కాలనీ పాత పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ముగింపు నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు అత్యంత హోరాహోరీగా కొనసాగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి హాజరయ్యారు,ఈ క్రీడ పోటీలలో ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన పి.వి.ఆర్ జట్టు ప్రథమ విజేతగా నిలిచింది,ఫ్రెండ్స్ ఫరెవర్ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది, మొదటి విజేత రెండవ విజేత జట్టుకు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,9వ వార్డు మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,పోచమ్మ గుడి ఆలయ చైర్మన్ దేవర్ల సైదేశ్వర్ రావు,పోచమ్మ గుడి ఉపాధ్యక్షులు ఈర్ల భానుచందర్,బత్తుల వెంకటేశ్వర్లు ల తో కలిసి విజేతలకు బహుమతులను అందజేశారు,మొదటి విజేత పి.వి.ఆర్ జట్టుకు లక్ష రూపాయలు నగదు బహుమతి చెక్కు,మెరిసే ట్రోఫీని అందజేశారు,రెండవ విజేత గా నిలిచిన ఫ్రెండ్స్ ఫరెవర్ జట్టుకు 50,000 నగదు బహుమతి చెక్కు మరియు ట్రోఫీని అందజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని ఐకమత్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు,ఎంపీ రఘువీర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు,ఈ టోర్నమెంట్ కు పలువురు ప్రముఖులు దాతలుగా నిలిచారు,మొదటి బహుమతి 1,00,000 పోచమ్మ గుడి ఆలయ చైర్మన్ దేవర్ల సైదేశ్వర్ రావు,రెండవ బహుమతి 50,000 పోచమ్మ గుడి ఉపాధ్యక్షులు ఈర్ల భానుచందర్ టోర్నమెంట్ నిర్వహణ కోసం బత్తుల వెంకటేశ్వర్లు 50,000, దాతలుగా అందించారు,ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజర్ గా గోపాల్,ఈర్ల శేజర్ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత ప్రసాద్,స్థానిక నాయకులు బత్తుల సతీష్ ఓబీసీ నాయకులు జంగన్న,నందికొండ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్,రంగారెడ్డి,ముస్లిం మైనార్టీ నాయకులు ముజీబ్ నాయకులు వడ్డెర రాజుల సంఘం ప్రతినిధులు స్థానిక నాయకులు,పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో జీవితాన్ని గెలవాలి: అడిషనల్ ఎస్పీ మహేందర్

పాపన్నపేట, మండలం,
రిపోర్టర్ ఎం రవీందర్(శుభోదయం న్యూస్):



ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో జీవితాన్ని గెలవాలని మెదక్ అడిషనల్ ఎస్పీ మహేందర్ పిలుపు నిచ్చారు. మండల వరిధిలోని మిన్పూర్లో మంగళవారం ప్రారంభమైన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతు కబడ్డీ గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థి జీవితంలో ఆటలు భాగస్వామ్యం కావాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి వ్యక్తి క్రీడల్లో గెలుపోట ములను స్ఫూర్తిగా తీసుకొని, జీవితంలో తమ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని కోరారు. గెలిచినా, ఓడినా లక్ష్యాన్ని చేరే వరకు పట్టు వీడొద్దని తెలిపారు. మిన్పూర్ లాంటి చిన్న గ్రామం నుండి వలువురు యువకులు, విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనడం అభినంద నీయమన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ సృజన, యేసురత్నం, ఉపసర్పంచ్ కిరణ్,ప్రభాకర్ రెడ్డి, ఐజేయు రాష్ట్ర నాయకులు శ్రీనివాస్,పాపన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బట్టు మోహన్ రాజు,టీచర్ దేవయ్య, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి కుబేరుడు, బీస గోపాల్, బాబర్,గోపాల్, కుర్తివాడ సర్పంచ్ శ్రీధర్, పీఇటిలు పాషా బుజ్జి,నర్సింలు,వార్డు మెంబర్లు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత ప్రమాదాలు నివారించడమే లక్ష్యం

**పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా, బ్యూరో శ్రీనివాస్(శుభోదయం న్యూస్):




రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు ఎన్నో పోతున్నాయని వాటి వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటి నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దబొంకూరు గ్రామంలో అరైవ్. అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, ఎసిపి జి .కృష్ణ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ప్రమాదాల బారిన పడి నష్టపోయిన కుటుంబాల ఆర్థిక స్థితి, వారి బాధలను తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవ్ చేసేపుడు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. వాహనాలు నడిపే వారు మద్యం సేవించారాదని అలా చేసిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని, వారు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అనంతరం గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్, గ్రామాల సర్పంచ్ లు కాల్వల తిరుపతి, రిబ్కా - సంతోష్, వార్డు సభ్యులు , ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజ్యాంగా విలువలు కాపాడటమే మా ప్రథమ లక్ష్యం

**ప్రజలకు విజ్ఞప్తి చేసిన సమాచార హక్కు మానవ హక్కు లా సమితి సభ్యులు.**

నాగార్జున సాగర్(శుభోదయం న్యూస్):




నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో పోటీ చేసే అభ్యర్థులు ప్రజాహితాన్ని తమ ప్రధాన అజెండాగా పెట్టుకోవాలని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఓటు వేసే మున్సిపాలిటీ ప్రజలకు సమాచార హక్కుమానవ హక్కు లా సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు కాపాడుకుంటూ దాని యొక్క విలువలను కాపాడాలని ప్రజా ప్రయోజనాలు, సంక్షేమాభివృద్ధి,ప్రజా శ్రేయస్సు,సౌలభ్యాలు,ప్రజా రక్షణ స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చే అభ్యర్థులకే ఓటు వేయాలని వారు ఓటర్లకు పిలుపునిచ్చారు.ప్రతి అభ్యర్థి రోజువారీ దినచర్యలో భాగంగా ప్రజలతో మమేకం అవుతూ కనీసం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ జవాబు దారి తనంగా ఉంటూ,సమస్యలు విని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజల ముందే ప్రమాణం చేయాలని కోరారు.అలాగే మున్సిపాలిటీలో తీవ్ర తరంగా మారుతున్న కోతులు,వీధి కుక్కలు,పందులు బెడద నుంచి ప్రజలను రక్షించే దిశగా స్పష్టమైన హామీ ఇచ్చి అమలు చేసే సామర్థ్యం ఉన్న అభ్యర్థులనే ఎన్నుకోవాలని ప్రజలకు వారు సూచించారు.ప్రజల భద్రత, పరిశుభ్రత,పర్యాటక అభివృద్ధి,మౌలిక వసతుల బలోపేతమే ఎన్నికల అసలైన ప్రమాణాలని తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపగలిగే, బాధ్యతాయుతమైన పాలన అందించే అభ్యర్థులను ప్రజలు గుర్తించి ఆశీర్వదించాలని వారు కోరారు.

# అంగన్వాడీ కేంద్రాలపై సిడిపిఓ సౌభాగ్య ఆకస్మిక తనిఖీ
# రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంపై ఆగ్రహం మెమో జారీ హెచ్చరిక





బీర్కూర్ ప్రతినిధి(శుభోదయం న్యూస్):

బీర్కూరు మండలంలోని కిష్టాపూర్, సాంబాపూర్ గ్రామాల అంగన్వాడీ కేంద్రాలను సిడిపిఓ సౌభాగ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలలోని రికార్డులను పరిశీలించి, గర్భిణీ మహిళలు మరియు చిన్నారులకు అందుతున్న పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, పోషకాహారం సక్రమంగా పంపిణీ అవుతున్నాయా లేదా అని సిడిపిఓ ఆరా తీశారు. అంగన్వాడీ కార్యకర్తల పనితీరును నేరుగా పరిశీలించి, నమోదు పుస్తకాల్లో ఉన్న వివరాలను చదివి వినిపించాలని సూచించారు.సాంబాపూర్ అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త (టీచర్) గంగమణి అటెండెన్స్ రిజిస్టర్‌లో నమోదు చేసిన పేర్లను చదివి వినిపించడంలో విఫలమవడంతో సిడిపిఓ సౌభాగ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే గోడపై ఉన్న మ్యాప్‌లోని అక్షరాలను పిల్లలకు చదివి వినిపించమని చెప్పగా ఆమె చదవలేకపోయారు. స్థానిక సర్పంచ్ రామచందర్ సమక్షంలో రిజిస్టర్‌లోని వివరాలను వివరించమని అడిగినా సరైన సమాధానం ఇవ్వకపోవడంతో, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు గంగమణికి మెమో జారీ చేస్తామని సిడిపిఓ హెచ్చరించారు.ఈ సందర్భంగా సిడిపిఓ సౌభాగ్య మాట్లాడుతూ,"అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు పునాది వంటివి. రికార్డుల నిర్వహణ, పిల్లల బోధన, గర్భిణీ మహిళలకు అందే పోషకాహారంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావు ఉండకూడదు" అని స్పష్టం చేశారు.

# గోదావరిఖనిలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం

రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోయం న్యూస్):





స్థానిక ఐబీ కాలనీ, బస్ డిపో ప్రక్కన గల గోదావరిఖని లోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో మంగళవారం (13-01-2026) ఉదయం 11:30 గంటలకు గోదా రంగ నాథుల కల్యాణ మహోత్సవం భక్తుల నడుమ ఆధ్యాత్మిక వైభవంతో నిర్వహించ బడింది.ఈ కల్యాణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారి దర్శనంతో పాటు కల్యాణ ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. వేద మంత్రో చ్ఛారణలు, మంగళ వాయిద్యాలు, పుష్పాలంకరణ లతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండి పోయాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీ అర్చన సంతోష్ రావు అంబటి మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గోదా రంగ నాథుల కల్యాణం దర్శించడం వల్ల భక్తులకు సుఖ సంతోషాలు, కుటుంబ సమైక్యత, శుభఫలితాలు కలుగుతాయని తెలిపారు. కల్యాణానికి సహకరించిన భక్తులు, దాతలు, ఆలయ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం చివరలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం తో పాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించి, దేవాలయ నిర్మాణానికి మరియు కల్యాణానికి సహకరించిన వారిని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సంతోష్ రావు అంబటి, జి శ్రీనివాస్ ,పల్లెర్ల కృష్ణ ప్రసాద్ ,కోటేశ్వరరావు, మిట్ట శంకర్ ,ముప్పు రాజమౌళి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారుల కూల్చివేతలు

తాసిల్దార్ దేవదాస్

బొల్లారం : (శుభోదయం న్యూస్)



బొల్లారం పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 242, 243 గల సర్వే నెంబర్ భూమిలోని 0.39 గుంటల విస్తీర్ణంలో అక్రమ నిర్మాణాలను జిన్నారం తాసిల్దార్ దేవదాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ,పోలీస్ మున్సిపల్ అధికారుల సహకారంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటా మని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాలి

**కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసిన టీఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్**

రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర కోట్లాది మంది భక్తుల కొంగు బొంగరం మైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర రెండు సంవత్సరాలకు ఒక సారి జరిగే ఈ జాతరకు దేశ నలుమూలలనుండి కుల మతాలకు అతీతంగా కోట్లాది మంది భక్తులు హాజరయ్యే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను కేంద్ర ప్రభుత్వం. జాతీయ హోదాను కల్పించ కుండా ఆదివాసీ గిరిజన జాతరను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్ట కరమని సమ్మక్క సారలమ్మ జాతర ను జాతీయ పండుగగా గుర్తించాలని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భం గా గోదావరిఖని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈదునూరి నర్సింగ్ మాట్లాడుతూ 1996 వ సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను రాష్ట్ర పండుగ గా గుర్తించి ప్రభుత్వం జాతరను నిర్వహిస్తున్నప్పటికీ ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోకోరో నిధులు కేటాయించి నప్పటికీ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు సరైన మౌలిక సదుపాయాలు త్రాగునీరు, వసతులు సరిగా లేక భక్తులు ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందనీ అన్నారు. రాష్ట్ర పండుగ గా గుర్తించి రెండు దశాబ్దాలు గా గడిచి పోతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించలేక పోవడం దుర దృష్టకరమని అన్నారు. సమ్మక్కసారలమ్మ జాతరను జాతీయ పండుగగా కేంద్ర ప్రభుత్వం గుర్తించినట్లయితే జాతరకు కోట్లాది రూపాయల నిధులతో.టూరిజం డెవలప్ మెంట్ తో పాటు గా మేడారం ప్రాంతం అభివృద్ధి జరుగు తుందనీ ఆదివాసీ గిరిజన సంస్కృతి, సంప్ర దాయాలు జాతీయ స్థాయిలో ప్రత్యేకత ను సంతరించు కుంటయనీ అన్నారు.ఆదివాసీ గిరిజను లకు సరైనా గుర్తింపు లభి స్తుందని మేడారం చుట్టూ ప్రక్కల అభివృద్ధి తో..పాటుగా యువతకు వివిధ రంగాల ప్రజానికానికి ఉపాధి అవ కాశాలు మెండుగా లభి స్తాయని అన్నారు.ఈ నెల జాతర ప్రారంభం అయ్యే లోపు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గా గుర్తించాలని ఈదునూరి నర్సింగ్ తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పక్షాన కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.

# కార్మికుడి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు : (శుభోదయం న్యూస్)



రెండు నెలల క్రితం పరిశ్రమలో ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అండగా నిలిచారు. పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం అందించారు. వివరాల్లోకి వెళ్తే.. బొల్లారం డివిజన్ పరిధిలోని రాణే డై కాస్టింగ్ పరిశ్రమంలో రెండు నెలల క్రితం జరిగిన ప్రమాదంలో కృష్ణ సింగ్ అనే కార్మికుడు మృతి చెందాడు. యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే కార్మికుడు మృతి చెందాడని.. మెరుగైన నష్టపరిహారం అందించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. ఇందుకు అనుగుణంగా పరిశ్రమ యాజమాన్యం 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించేందుకు అంగీకరించింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో మృతుడి కుటుంబ సభ్యులకు నష్టపరిహారానికి సంబంధించిన 15 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు. మరో ఐదు లక్షల రూపాయలు అతి త్వరలో అందజేయనున్నట్లు యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. కార్మికుల సంక్షేమం ఆర్థిక అభ్యున్నతి లక్షంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు సేఫ్టీ ఆడిటింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు సంజయ్ సింగ్, సునీల్ సింగ్, ప్రిన్స్, టింకు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకళా పోటీ పోస్టర్ ను అవిష్కరించిన చిత్రకళా ఉపాధ్యాయులు

మంచిర్యాల జిల్లా(శుభోదయం న్యూస్):

జిల్లా కేంద్రంగా చిత్రకళా రంగానికి చెందిన సంస్థ "చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ" ఆధ్వర్యంలో జనవరి 18 తేదీన నిర్వహించే బోయే మొట్టమొదటి చిత్రకళా పోటీ పోస్టర్ ని మంచిర్యాల జిల్లా చిత్రకళా ఉపాధ్యాయుల చేతుల మీదుగా పోటీ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ చిత్రకళా పై పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు వారికి చిత్రకళా పై మక్కువ పెంచే దిశగా తమ అకాడమీ ఆధ్వర్యంలో ఈ పోటీ ని నిర్వహిస్తున్న అలాగే పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని, ఈ పోటీలో నర్సరీ నుండి డిగ్రీ పైన వాళ్ళు పాల్గొన్నవచ్చు అని ఈ పోటీలో ఐదు కేటగిరీ లు ఉంటాయి. ప్రతి కేటగిరీ కి మూడు ప్రైజెస్ ఉంటాయి. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంస పత్రం ఉంటుంది అని ఈ పోటీలో పాల్గొనడానికి ఈ నెంబర్ కు 9908149591 రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రకళా ఉపాధ్యాయులు మూర్తి, యాదగిరి, ప్రకాశ్, పోచం, కళ్యాణ్, కృష్ణ, నాగేంద్ర బాబు, లక్ష్మణ్, శ్రీనివాస్, తిరుపతి, నటరాజు లు పాల్గొన్నారు.

## గడ్డపోతారంలో బిఆర్ఎస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశం

గడ్డపోతారం: (శుభోదయం న్యూస్)



గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా గడ్డపోతారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్లను సర్వే ఆధారంగా గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకు మాత్రమే కేటాయిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ నియమాలు, క్రమశిక్షణకు లోబడి పనిచేస్తూ బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ రెడ్డి మాట్లాడుతూ,ఇటీవల పార్టీ గుర్తు లేకుండా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, అదే స్ఫూర్తితో కారు గుర్తుతో జరిగే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరింత ఘనమైన ఫలితాలు వస్తాయని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎక్కువ మంది సర్పంచులు గెలుపొందడం పార్టీ బలాన్ని స్పష్టంగా చూపిస్తోందని ఆయన తెలిపారు.ఈ క్రమంలోనే పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేసి, సమిష్టిగా పనిచేస్తూ బీఆర్ఎస్ పార్టీని ఘన విజయం దిశగా నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, గడ్డపోతారం మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రజా బాటలో భాగంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు.

శేరిలింగంపల్లి, ప్రతినిధి రాకేష్(శుభోదయం న్యూస్):



వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా.. ప్రజా బాటలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపూనగర్, గోపినగర్ మరియు ప్రశాంతినగర్ లలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టిన శేరిలింగం పల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ.. మన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు మీ కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నందున, విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువు, ఆరోగ్యం మరియు కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వినతి పత్రాన్ని కార్పొరేటర్ గారు స్థానిక ప్రజలకు అందజేశారు. ప్రజా బాట కార్యక్రమ ప్రధాన ఉద్దేశాలు.. లో-ఓల్టేజ్, లూజ్ వైర్లు, అదనపు విద్యుత్ బిల్లుల సమస్యలను పరిష్కరించడం అని అన్నారు.ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచడం విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం. క్షేత్రస్థాయిలో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే నాణ్యమైన పరిష్కారం చూపడం వంటి చర్యలు చేపడతారని తెలిపారు.ఆయా సెక్షన్ పరిధిలో ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా అధికారులు క్షేత్రస్థాయిలో వినియోగదారుల నుంచి సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరిస్తారని అన్నారు. విద్యుత్ అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యలు తెలుసుకుంటారని. అప్పటికప్పుడు పరిష్కారమయ్యే వాటిని వెంటనే పరిష్కరిస్తారని మిగతా వాటిని నిర్దేశిత సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు.ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ ను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.మౌలిక సదుపాయాలలో భాగంగా రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడంపై దృష్టి సారించి 90 శాతం పనులు పూర్తి చేశామని మిగిలిన అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో చర్చించి ఎమ్మెల్యే గారి సహకారంతో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.బస్తీలు కాలనీలలో సౌకర్యవంతమైన జీవనాన్ని కల్పించడం, ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు గచ్చిబౌలి డివిజనల్ ఇంజనీర్ యాదగిరి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శివప్రసాద్, నల్లగండ్ల సెక్షన్ ఏఈ వెంకట్ నారాయణ రెడ్డి, గచ్చిబౌలి సెక్షన్ ఏఈ భాస్కర్, లైన్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, బాపు నగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, గఫుర్, సుధాకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, గోపినగర్ అంబేద్కర్ భవన్ ప్రెసిడెంట్ రమేష్, రవీందర్, ముసలయ్య, సత్యనారాయణ, మహేందర్ సింగ్, సుశీల, ముంతాజ్ బేగం, భారతమ్మ, ఖలీం, దస్తగిరి, అలీం, రాజు, పూర్ణ చందర్, సత్యం, కృష్ణ, మహేష్ చారి, ప్రవీణ్, సందీప్, వీరేందర్, ఏజాజ్, రవి, సాయికృష్ణ, ఆనంద్, వేణు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.




# 'మన శంకరవరప్రసాద్ గారు' ఫస్ట్ డే కలెక్షన్స్ ప్రకటన

చిరంజీవి- అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా ఫస్ట్ డే కలెక్షన్స్ ప్రకటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈ మూవీ పాజిటీవ్ టాక్ తెచ్చుకుంది. ఇందులో చిరంజీవితో పాటు వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా, సచిన్ ఖేడ్కేర్ తదితరులు నటించారు. ఈ మూవీని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించారు. భోళా శంకర్ వంటి డిజాస్టర్ తర్వాత చిరుకు భారీ హిట్ పడిందని ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. 'మన శంకరవరప్రసాద్ గారు' ప్రీమియర్స్‌తో కలిపి ఫస్ట్ డే భారీ కలెక్షన్స్ రాబట్టింది. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ. 84కోట్లు రాబట్టినట్లు చిత్ర నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ ప్రకటించింది. మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లోనే రెండో అతిపెద్ద ఓపెనింగ్ చిత్రంగా 'మన శంకరవరప్రసాద్ గారు' నిలబడింది. 'సైరా నరసింహా రెడ్డి' చిత్రానికి మొదటిరోజు రూ. 85 కోట్లు వచ్చిన విషయం తెలిసిందే. ఖైదీ నంబర్ 150'కి (రూ. 51 కోట్లు), వాల్తేరు వీరయ్య (రూ. 49.10 కోట్లు), గాడ్ ఫాదర్ (రూ. 32.70 కోట్లు), ఆచార్య ( రూ. 52 కోట్లు), భోళా శంకర్ (రూ. 28 కోట్లు) వచ్చాయి.




# 100 ఎకరాల పొలం కావాలి.. నటులు మాత్రం వద్దు

## మీనాక్షి చౌదరి కండీషన్స్ వైరల్

టాలీవుడ్‌లో "లక్కీ హీరోయిన్"గా పేరు తెచ్చుకున్న అందాల భామ మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో కొనసాగుతోంది. గత ఏడాది సంక్రాంతికి విడుదలైన 'వస్తున్నాం' సినిమాతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఆమె, ఇప్పుడు మరోసారి పండగ సీజన్‌ను టార్గెట్ చేస్తోంది. యంగ్ హీరో నవీన్ పోలిశెట్టితో కలిసి నటించిన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' తో ఈసారి కూడా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి స్పందన తెచ్చుకోగా, ప్రమోషన్స్‌లో మీనాక్షి చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ముఖ్యంగా ప్రీ రిలీజ్ ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో ఆమె మాట్లాడిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో తనకు కాబోయే భర్త గురించి మాట్లాడిన మీనాక్షి చౌదరి, కొన్ని ఆసక్తికరమైన 'కండిషన్స్' పెట్టి అందరినీ నవ్వులు పూయించింది. తన భర్త డాక్టర్, నటుడు లేదా మిస్టర్ ఇండియా మాత్రం అసలు కాకూడదని స్పష్టం చేసింది. తాను ఇప్పటికే సినిమా రంగంలో ఉన్నానని, ఇంట్లో మరోసారి అదే ప్రొఫెషన్ అవసరం లేదని చమత్కారంగా వ్యాఖ్యానించింది. అంతేకాదు, తన జీవిత భాగస్వామికి 100 ఎకరాల పొలం ఉండాలి అంటూ చెప్పిన మాటలు ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యవసాయం, పల్లెటూరి వాతావరణం అంటే తనకు చాలా ఇష్టమని తెలిపింది. ఇక ఇంటి పనుల విషయంలో కూడా మీనాక్షి తన స్టైల్‌లో కండిషన్స్ పెట్టింది. వంట చేయడం, బట్టలు ఉతకడం, ఐరన్ చేయడం వంటి పనులు రావాలని చెప్పి నవ్వులు పూయించింది. అబ్బాయికి గతంలో బ్రేకప్స్ ఉన్నా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే పొడవుగా ఉండాలని మాత్రం కచ్చితంగా చెప్పింది. రోజుకు రెండు మూడు సార్లు లవ్ ప్రపోజ్ చేస్తూ, గిఫ్ట్స్ ఇచ్చే వ్యక్తే తన "రాజు" అంటూ సరదాగా పేర్కొంది. ఇటీవల కొంతకాలంగా మీనాక్షి చౌదరికి టాలీవుడ్ హీరోలతో ప్రేమాయణం ఉందంటూ పలు రూమర్స్ వినిపించాయి. అయితే వాటన్నింటినీ ఆమె ఖండిస్తూ, పూర్తిగా అబద్ధమని కొట్టి పారేసింది. ప్రస్తుతం తన పూర్తి ఫోకస్ సినిమాలపైనే ఉందని స్పష్టం చేసింది. 'అనగనగా ఒక రాజు' సినిమాతో పాటు మీనాక్షి చౌదరి ఇతర భాషల్లోనూ బిజీగా ఉంది. కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ నటిస్తున్న 63వ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే తమిళంలో 'వృషకర్మ' అనే చిత్రంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది.

# నాలుగు రోజుల్లో రూ.200 కోట్లు.. 'ది రాజాసాబ్' రికార్డు కలెక్షన్స్!




రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'ది రాజాసాబ్'మూవీకి మిక్స్‌డ్ టాక్ వచ్చినా.. బాక్సాఫీస్ వద్ద మాత్ర భారీ కలెక్షన్స్‌తో దూసుకెళ్తోంది. తొలి రోజే రూ. 112 కోట్లు వసూలు చేసిన 'రాజాసాబ్'... నాలుగు రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా 201 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లను సాధించింది. ఈ మేరకు మేకర్స్ అధికారికంగా ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ఈ రేంజ్‌లో కలెక్షన్స్ రాబట్టడం చూసి ట్రేడ్ వర్గాలు షాకవుతున్నాయి. అయితే ప్రభాస్ స్థాయికి ఈ కలెక్షన్స్ తక్కువే కానీ.. పోటీలో చిరంజీవి లాంటి సినిమాలు ఉన్నప్పటికీ ఈ స్థాయిలో రావట్టడం గొప్ప విషయం. మారుతి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పిపుల్ మీడియా ఫ్యాక్టర్ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటించారు. సంక్రాంతి కానుకగా ఈ నెల 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హాలీడేస్ సీజన్ లో ఫస్ట్ వీక్ "రాజా సాబ్" హ్యూజ్ నెంబర్స్ క్రియేట్ చేస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి.

# భాషతో సంబంధం లేదు.. నచ్చితే ఓకే చెప్తా కల్యాణి ప్రియదర్శన్

ఇటీవల 'లోకా: ఛాప్టర్ 1 - చంద్ర' చిత్రంతో అదిరిపోయే విజయాన్ని అందుకున్న నటి 'కల్యాణి ప్రియదర్శన్'. అందులో సూపర్ హీరో పాత్రలో నటించి మలయాళంతో పాటు, తమిళం తెలుగు, ప్రేక్షకులను అలరించారు. అంతేకాకుండా మాతృభాషతో పాటూ తెలుగు, తమిళం భాషల్లో కథానాయికిగా నటిస్తూ బిజీగా ఉన్న ఈ బ్యూటీ తాజాగా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ సందర్భంగా ఇటీవల ఈ అమ్మడు ఒక భేటీలో పేర్కొంటూ లోకా చిత్రం తరువాత తనకు పలు భాషల్లో పలు అవకాశాలు వస్తున్నాయని చెప్పారు. అయితే మంచి పాత్ర అని అనిపిస్తే నటించడానికి సిద్ధమని పేర్కొన్నారు. మరాఠీ, హిందీ, తెలుగు, తమిళం, మలయాళ భాషలను తాను ఎప్పుడు వేర్వేరుగా చూడనన్నారు. కథ చెప్పడం అన్నది ప్రపంచ భావోద్వేగం అన్నారు. ఒక మంచి కథలో నటించే అవకాశం వస్తే పూర్తి సమయాన్ని కేటాయించి, మనసుపెట్టి నటించడానికి తాను ఎప్పుడు సిద్ధమే అన్నారు. కాగా ఈమె రవి మోహన్ సరసన నటించిన జీనీ చిత్రం నిర్మాణ కార్యక్రమం పూర్తిచేసుకుని త్వరలో తెరపైకి రావడానికి సిద్ధమవుతోంది. కాగా ప్రస్తుతం కార్తీ కి జంటగా మార్షల్ చిత్రంలో నటిస్తున్నారు. మరిన్ని చిత్రాలు తన కోసం ఎదురుచూస్తున్నట్లు తనుస్వయంగా చెప్పారు. అదేవిధంగా తనకు సూపర్ హీరో ఇమేజ్ తెచ్చిపెట్టిన లోకా చిత్రానికి పార్ట్ 2 కూడా ఉంది. ఇందులో కూడా ఆమె నాయకగా నటించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది.



# బాలీవుడ్‌లో హద్దులు దాటుతున్న పీఆర్ వ్యూహాలు

బాలీవుడ్ నటి తాప్సీ పన్ను ఇటీవల హిందీ చిత్ర పరిశ్రమలో పెరుగుతున్న పబ్లిసిటీ సంస్కృతిపై తన అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో బాలీవుడ్‌లో పీఆర్ వ్యూహాలు పూర్తిగా మారిపోయాయని, ఇప్పుడు ప్రమోషన్ అనేది కేవలం తమ సినిమా గురించి మాట్లాడటానికే పరిమితం కాకుండా, ఇతరులను తక్కువగా చూపించే స్థాయికి వెళ్లిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కొన్ని పీఆర్ టీమ్స్ తమ సినిమాలకు హైప్ క్రియేట్ చేయడానికి ఇతర నటులు, సినిమాలపై నెగటివ్ కథనాలు ప్లాంట్ చేస్తున్నాయి. ఇది ఒక రకమైన పోటీ కాదు, పూర్తిగా తప్పుదారి పట్టిన విధానం" అని వ్యాఖ్యానించారు. సినిమా కంటెంట్, నటన, కథ బలం గురించి మాట్లాడాల్సిన చోట, వ్యక్తిగత విమర్శలు లేదా ఇతరులపై నిందలు వేయడం ట్రెండ్‌గా మారిందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇలాంటి పీఆర్ గేమ్స్‌లో తాను ఎప్పుడూ భాగం కాలేదని తాప్సీ స్పష్టం చేశారు. నేను అలాంటి వ్యూహాలకు దూరంగా ఉండటం పట్ల చాలా రిలీఫ్‌గా ఫీలవుతున్నాను. నా పని నా సినిమాల ద్వారా మాట్లాడాలని నమ్ముతాను. ఇతరులను కిందకు లాగి పైకి రావడం నాకు ఇష్టం లేదు అని ఆమె తెలిపారు. ఈ మాటలు ఇండస్ట్రీలో ఆరోగ్యకరమైన పోటీ అవసరాన్ని గుర్తు చేస్తున్నాయని సినీ విశ్లేషకులు అంటున్నారు. తాప్సీ వ్యాఖ్యలు బాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం స్టార్ ఇమేజ్, సోషల్ మీడియా ట్రెండ్స్, వైరల్ కథనాలే సినిమాల భవితవ్యాన్ని నిర్ణయిస్తున్న సమయంలో, ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు పీఆర్ వ్యవస్థపై పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి.

